

# ఆదర్శపురుషుడు

రష్యన్ మూలం: చెహోవ్
తెలుగు గొంతు: కరుణారుణ

అర్ధరాత్రి దాటింది. ఖరీదైన దుస్తులు వేసుకున్న ఘరానా వ్యక్తి ఒకతను మంత్రసాని మారియా యింటి ముందాగి తలుపుతట్టాడు. అలాగ మూడుసార్లు తడితే గాని తలుపు తెరుచుకోలేదు. గుమ్మంలో నిలబడి ఓ మధ్యవయస్కురాలు, చలికి శాలువా తలమీదకి లాక్కుంటూ, నిద్రకళ్లతో "ఎవరు కావాలి?" అంది.


"మంత్రసాని కావాలి"

"నేనే"

ఆ మనిషి లోపలికి వచ్చి, "నన్ను కిర్యాకోవ్ అంటారు. నా భార్యకు నొప్పులొస్తున్నాయి. మీరు త్వరగా రావాలి" అన్నాడు తడబడుతూ.

"ఒకే. ఇప్పుడే వస్తాను. ఇలా కూర్చోండి" అంటూ కుర్చీ చూపించింది మారియా. కిర్యాకోవ్ తన ఓవర్‌కోటు విప్పి, గది పరిశీలిస్తూ కూర్చున్నాడు. మరో అయిదునిమిషాల్లో మారియా వచ్చి,

"నేను రెడీసార్. పదండి" అంది.



"పద, త్వరగా. అయితే ఒక చిన్నమాట. నేను సరదాగా అడుగుతున్నాననుకోవద్దు. నీ ఫీజెంత?"

"అబ్బే. అంత నిక్కచ్చిగా ఏమీ లేదు. మొదట పదండి" అంది మారియా.

"నో. నో. అదే నాకు ఇష్టం ఉండదు. నేనెంత యివ్వాలి? నువ్వెంత పుచ్చుకోవాలి అనేది ముందరే తేలిపోవాలి. అంత్య నిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం మేలు. ఏమంటావు. నీకు తక్కువిచ్చానని తెలిస్తే నాకెంత అవమానం. లేదా నువ్వు నా దగ్గర ఎక్కువ లాగావని తెలిసినా అవమానమే. అందువల్ల నువ్వు నీ ఫీజు ఎంతో స్పష్టంగా చెప్పాల్సిందే'

"కాని, ఫీజు అందరి దగ్గిరా ఒక్కలా ఉండదు"

"సరే. నేనే చెబుతానులే. నీకు రెండు రూబుళ్లు ఇస్తాను"

"అలా అనకండిసార్. మీలాంటి పెద్దమనుషులే రెండు రూబూళ్లంటే ఎట్లా? పోనీ, పూరికెనే పురుడు పోస్తాను లెండి, అదెంత పని" అంది మారియా.

"నథింగ్ డూయింగ్. రెండు రూబుళ్ల కన్నా ఒక్క కోపెక్కుకూడా ఎక్కువ యిచ్చేది లేదు" అన్నాడు కిర్యాకోవ్.

"మీ ఇష్టమండీ. నేను మాత్రం రెండు రూబుళ్లు తీసుకోను"

"కాని ఇది ఎమర్జెన్సీ. నువ్వు నిరాకరించడానికి రూల్సు ఒప్పుకోవు, తెలుసా?"

"తెలుసు. అందుకే ఫ్రీగా పురుడు పోస్తానంటున్నాను"

"నీ దాతృత్వం నాకక్కర్లేదు. పనికి ప్రతిఫలం ముట్టాల్సిందే. నేను పని చేస్తాను. నా ఫీజు నేనూ తీసుకుంటాను"

"ఫ్రీగా అయితే వస్తాను గాని, రెండు రూబుళ్లు మాత్రం తీసుకోను"

"సరే నీ పద్ధతి నీది. నీకు ఇబ్బంది కలిగించినందుకు క్షమించు. నీ ఫ్రీ సర్వీసు నాకక్కర్లేదు"

"అబ్బబ్బ. ఏమి మొండి పట్టండీ. మూడు రూబుళ్లకు వస్తాను పదండి"

కిర్యాకోవ్ రెండు నిమిషాలు ఆలోచించి, "నో" అంటూ వెళ్లిపోయాడు.

"మనిషి చూస్తే డబ్బున్నవాడిలాగే వున్నాడు. హుందాగా కూడా వున్నాడు. ఇదేం విచిత్ర మనస్తత్వమో" అనుకుంటూ నిద్ర కుపక్రమించింది మారియా.

అరగంటకు కాలింగ్‌బెల్ మళ్లీ మోగింది.

"ఈ అర్ధరాత్రి వేళ మంత్రసానుల అడ్రస్సులు కనుక్కోవడం కష్టంగా ఉంది. సరే. మూడు రూబుల్స్‌కు ఒప్పుకొంటున్నాను. కాని ఓ మాట. అది ఎక్స్‌ట్రా ఇది ఎక్స్‌ట్రా అంటే ఒక్క కోపెక్కు కూడా ఇచ్చేది లేదు. మూడు రూబుళ్లంటే మూడు రూబుళ్లే."

మారియాకు ఆ మాటలు వినీ వినీ వినుగొచ్చింది. ఈ మనిషి యిలా వాగి వాగి తనకు పిచ్చెక్కించటం ఖాయమనుకుంది. మాట్లాడకుండా, డ్రెస్ వేసుకొని కిర్యాకోవ్ వెంట నడిచింది. ఎలా వచ్చాడో గురబ్బండీ కూడాలేదు.

"ఎక్కువ దూరం లేదనుకుంటాను" అంది భయంభయంగా.

"అబ్బే. యిక్కడే. ఆ పక్కనే!"

అలాగ, రెండు, మూడు, నాలుగు వీధులు నడిచారు.

"అబ్బా! ఈదురుగాలి భరించలేకుండా వుంది" అంది మారియా. కిర్యాకోవ్ మాట్లాడకుండా నడుస్తూనే వున్నాడు. ఎంత దూరం నడిచారో, చివరికి ఓ పెద్ద భవంతి ముందాగారు. సంపన్నుల యిల్లే. సందేహం లేదు. కాని యింట్లో ఎక్కడా మనుష్యులున్న అలికిడి లేదు. కాన్పు అవుతున్న స్త్రీలుంటే యింట్లో ముసలాళ్లు, బంధువులూ ఉంటారు. ఈ యింట్లో అలాంటి జాడేమీ లేదు.

లోపలెక్కడో నొప్పులు పడుతున్న స్త్రీకేకలు వినిపించాయి.

000

మూడు గంటలు గడిచాయి. నొప్పుల బాధ

## త్యాగం

దేవతలు ఎంతో కష్టపడి, తపస్సు చేసి, మంత్రసహాయంతో, అనేక అస్త్ర, శస్త్రాలు సంపాదించారు. రాక్షసుల బారినుండి వాటిని కాపాడటానికై 'దధీచి' మహామునిని ఆశ్రయించారు. "రాక్షసులు వీటిని చేజిక్కించుకోవాలని చూస్తున్నారు. కాబట్టి మీరు దయతో వీటిని మీ దగ్గర జాగ్రత్తగా పదిలపరచండి" అని, ఆ మునిని ప్రార్థించారు. "ఈ అస్త్రశస్త్రాలు ఎంతో విలువైనవి, వీటిని, రాక్షసులు గానీ సంపాదించారంటే, వారి ఆగడాలకు అంతే ఉండదు. అహంకారం, గర్వం, పెచ్చు పెరిగి పట్టపగ్గాలు లేకుండా తయారౌతారు" అని ఆలోచించారు, మహర్షి! అదీ కాక, రాక్షసులకుగానీ, ఇది దక్కితే, దేవతలను, మునులను, వేద పండితులను, హింస పెట్టడం ఖాయం, అనుకున్నారు. బాధ్యత స్వీకరిస్తానని ఒప్పుకున్నారు ముని!

కానీ, ఎంతకాలం ఎదురుచూసినా, దేవతలు రాలేదు. ఇటు చూస్తే రాక్షసుల గొడవ ఎక్కువైంది! అస్త్రశస్త్రాలను జాగ్రత్తగా పెట్టడం పెద్ద సమస్యగా మారింది. ఆఖరికి, ముని ఆలోచించి, ఆలోచించి అస్త్రశస్త్రాల నన్నింటినీ, తనకమండలంలోని నీళ్లలో పడేశారు. వాటిని, తన తపశ్శక్తితో కరిగించేసి, ఆ నీళ్లల్లో కలిసిపోయేట్లుగా చేశాడు. ఆ నీళ్లను గుటుక్కున తాగేశాడు. అవన్నీ జీర్ణమై, ఆ మహర్షి తాలుకూ ఎముకలలో పట్టి పోయాయి! కొన్నాళ్లుపోయాక, దేవతలు వచ్చారు. మావి మాకు ఇచ్చేయండన్నారు. మీ కోసం చూసి, చూసి విసిగివేసారి, వాటిన్నింటినీ నీళ్లో కరిగించేసి, తాగేశానన్నార మహర్షి! "అవి లేకపోతే, రాక్షసుల బారినుండి మాకు రక్షణ ఏది?" అని గోలపెట్టారు దేవతలు. అప్పుడు దధీచి మహర్షి, "అయితే ఒక పనిచెయ్యండి, నన్ను చంపి, నా ఎముకలను తీసుకొని, మళ్లీ వాటిని తీసుకోండి" అని సలహా ఇచ్చారు. ఆ పాపాన్ని చెయ్యలేమన్నారు దేవతలు!

అప్పుడు ఆముని, గర్భవతియైన తన భార్యను బయటికి వెళ్లమని ఆదేశించి, యోగాగ్నిని రగిలించుకొని, దహనమయ్యాడు. ఆమె, ఆ గర్భాన్ని వదిలేసి, వచ్చి, సహగమనం చేసింది. ఆ దంపతుల సంతానమే 'పిప్పలాదుడు.' అప్పుడు, బ్రహ్మదేవుడు వచ్చి, ఆ మహర్షి ఎముకలతో శక్తివంతమైన అస్త్రశస్త్రాలను చేసి, దేవతలకు యిచ్చాడు. త్యాగానికి నిదర్శనం ఇంతకంటె వేరే ఉంటుందా?

ఎం. విమల

తగ్గించటానికి మారియా కిర్యాకోవ్ భార్యతో ఏవో కబుర్లు చెబుతూ కూర్చుంది. అంతలో కిర్యాకోవ్ చప్పుడు కూడా చెయ్యకుండా తలుపు తోసుకుని వచ్చాడు. మనిషి సంగతి సరే. కాని ఆ ఠీవి. ఆ హుందాతనం! ఆ క్షణాన అతణ్ణి చూస్తే మారియాకు రవ్వంత భయం కూడా వేసింది.

మాటయానే కలుగజేసుకుని,

"మరొక్క జీవి ఈ లోకంలోకి రాబోతున్నది. ఆ పరమాత్మకు మొక్కుకోండి" అంది.

"ఆహ, జననం గొప్ప విషయమే. కాని దేవుడు పుట్టించిన ఆ జీవికి తిండీ, బట్టా యిచ్చి పోషించాల్సిందెవరు?" అన్నాడు కిర్యాకోవ్. కిర్యాకోవ్ భార్యకు చెయ్యకూడని పని చేసినట్టుగా మొహం ముడుచుకుపోయింది. అతడి పర్మిషన్ లేకుండా కంటున్నందుకు తను నేరస్తురాలు.

కిర్యాకోవ్ ఒక్క నిట్టూర్పు విడిచి, ఎలా వచ్చాడో అలా వెళ్లిపోయాడు.

"అలా ఉంటాడేమిటి మీ ఆయన! ఓ మాటా, నవ్వు వుండా! ఎప్పుడూ ఆ ముటముటలాడే మొహమేనా" అంది మారియా.

"ఆఁ. నాకు తెలిసినప్పటినుంచీ ఆయనంతే' అంది కిర్యాకోవ్ భార్య.

మనిషి మంచివాడు. నిజాయితీపరుడు. అవసరాల వరకూ బాగానే చూసుకుంటాడు. కాని ఆ మంచితనం, ఆ నిజాయితీ, ఆ హేతుబద్ధ జీవితం ఎంత ఎక్కువంటే అవి పక్కనున్న మనుషుల్ని వూపిరి తీసుకోనివ్వవు. ఇంటికి బంధువులు రారు. స్నేహితులు లేరు. పనిమనిషెవరూ నెలకు మించి వుండరు. ఏ పనిచేస్తే, ఎలా వుంటే, ఏ తప్పు ఎంచుతాడో తెలియదు. ఎదటివాళ్ల చూపులో, కదలికలో, నడకలో అన్నీ తప్పులే కనిపిస్తాయి ఆయనకు. మళ్లీ మనిషి మంచివాడు. అనవసరంగా ఎవర్నీ విమర్శించడు. నిజానికి అతడు సుగుణాల రాశి. కాకపోతే ఆ సుగుణాల్ని ఎదటివాళ్లు భరించలేరు. అతడి సచ్ఛీలత తీక్షణత, పురుషత్వం ఎంత ఎక్కువగా వుంటుందంటే అతడింట్లోంచి వెళ్లిపోగానే అందరూ తేలిగ్గా వూపిరి పీల్చుకుంటారు.

"పని ముగిసిం తర్వాత ఆ పాత్రలు, బేసిన్‌లు అన్నీ శుభ్రంగా కడిగి ఎక్కడివక్కడ పెట్టేయాలి. ఈ సీసాలు, మిగతా సామాన్లు కూడా జాగ్రత్తగా అమర్చాలి" అన్నాడు కిర్యాకోవ్ మారియాతో.

అతడి మాటల్లో కఠినత్వం లేదు. కోపం లేదు. కాని వాటిని వింటుంటే, క్రూరజంతువేదో పంజాల్తో రక్కుతున్నట్టుగా వుంటుంది.

తెల్లారి వుదయం తన పని ముగించుకున్న మారియాకు డైనింగ్ టేబుల్ వద్ద కిర్యాకోవ్ చిన్నకొడుకు కనిపించాడు. ఇంకా సరిగ్గా తినటమన్నరాని ఆ పసివెధవకు కిర్యాకోవ్ బాధ్యతలు బోధిస్తున్నాడు.

"తింటున్నావుగా. మరి నువ్వు పని చెయ్యటం కూడా నేర్చుకోవాలి. పాలు తాగావా. గుడ్. ఆ పాలు వూరికేనే రావు. వాటిని డబ్బుల్తో కొనాలి. డబ్బు ఎలా వస్తుంది? పనిచేసి సంపాదిస్తే వస్తుంది."

మారియా ఆ పసివాడి బెరుకు కళ్లలోకి చూడలేకపోయింది. అక్కడి మనుషులంతా వెయ్యి టన్నుల బరువు కింద అణిగిపోతున్నట్టుగా వుంది. మరో క్షణం వుంటే, ఆ సుగుణాభిరాముని సాన్నిధ్యంలో యిల్లే నేలమట్టమై పోతుందేమోననిపించి, జుగుప్సతో, భయంతో, గబగబా బయటికి పరుగెత్తింది.

ఆ తర్వాత జ్ఞాపకం వచ్చింది. హడావిడిలో మూడు రూబుల్లు తీసుకోవడం కూడా మరిచిపోయింది.

"పోతే పోయిందిలే" అంటూ ముందుకు నడిచిపోయింది మారియా. ■